RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 412 | ఎడిటర్: చింతల రామకృష్ణ | శుక్రవారం, జూలై 12, 2024 | పేజీలు: 8 | వెల: రూ.3/-

**మంచిమాట**

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

## వార్షిక ఆదాయ లక్ష్యాలను చేరుకోండి



- రేవంత్ రెడ్డి శాఖలను ఆదేశించారు
- పన్ను ఎగవేతలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆదాయాన్ని పెంచండి
- ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు కృషి చేయాలి
- డిస్టిలరీల నుంచి మద్యం రవాణాను పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి
- రాబోయే నెలల్లో వాణిజ్య మరియు నివాస నిర్మాణాలు పెరుగుతాయి

హైదరాబాద్:

తెలంగాణలోని అన్ని ఆదాయ శాఖలు తమ ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. వార్షిక లక్ష్యాలు మరియు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయాన్ని పెంచడానికి అవసరమైన చర్యలను అమలు చేయడం. అని ఆయన ఉ ద్ఘాటించారు అన్ని శాఖల్లో పన్ను ఎగవేతలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి శాఖ తమ వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు పురోగతి. రెవెన్యూ వసూళ్లలో పారదర్శకత అవసరమని, అవసరమైతే శాఖలను పునర్ వ్యవస్థీకరించాలని సూచించారు ఆదాయాన్ని పెంచుతాయి సచివాలయంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రవాణా శాఖలు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. దీంతో జూన్ వరకు ఆదాయం సమకూరిందని ముఖ్యమంత్రి గుర్తించారు వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఆర్థిక సంవత్సరం ఆశాజనకంగా లేదు. అధికారులు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని కోరారు వాటిని ప్రతినెలా మొదటి వారంలో ఆదాయ లక్ష్యాలను స్వయంగా సమీక్షిస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన అధికారిపై చర్యలు తీసుకుంటాం

- తెలంగాణ డీజీపీ హామీ ఇచ్చారు
- టీవీ9 తెలుగు, 10టీవీ సహా ఇతర తెలుగు ఛానెల్‌ల జర్నలిస్టులను కూడా నిరసనలను కవర్ చేయకుండా అడ్డుకున్నారు.
- డీజీపీ జోక్యం చేసుకుని ఇలాంటి అక్రమాలకు స్వస్తి పలకాలని కేటీఆర్ కోరారు.
- అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఇరువురు నేతలు డిమాండ్

2



## దౌలాపూర్ గ్రామంలో షూటింగ్ పూర్తి చేసుకున్న ఉమా క్రియేషన్ బృందం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11:

మెదక్ డిస్టిక్ పాపన్నపేట్ మండలంలో తండ్రి పై రూపొందించిన సాంగ్ ను పూర్తి చేయడం జరిగింది. ఈ సాంగ్ అతి త్వరలో మీ ముందుకు రాబోతుంది. దొర శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ షూటింగ్ జరపడం జరిగింది. ఉమా క్రియేషన్ అయిన ప్రొడ్యూసర్ ఉమా లత, ఈ యొక్క పాత్రలో నటించిన హీరో రేష బోయిన రాజు, కెమెరామెన్ కిరణ్ కుమార్, బృందానికి సహకరించిన జంగం శ్రీనివాస్, ఈ షూటింగ్లో తండ్రి పాత్రగా వహించిన ప్రముఖ సినీ నటుడైన రాజిరెడ్డి, ఈ పాత్రలో పాల్గొన్న సభ్యులు తేజేందర్, నితీష్, వినోద్, రేషబోయిన నాగరాజు, జలగరి బాలరాజ్, జలగరి రమేష్, వెంకట్, ఈ షూటింగ్ కి సహకరించిన దౌలాపూర్ గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, ఉమా క్రియేషన్ కి షూటింగ్ కి ప్రోత్సహించినారు. ఉమా క్రియేషన్ బృందం వారు సహకరించిన దౌలాపూర్ గ్రామ పెద్దలకు మరియు యూత్ సభ్యులకు ఉమా క్రియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియపరచినారు

## నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ కేసు.. విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు..!




ట్ యూజీ పరీక్షల (NEET-UG Exam) పేపర్ లీక్ కేసులో విచారణ వాయిదా పడింది. ఈ కేసులో తన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై గురువారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. నీట్ పరీక్షలో పేపర్ లీక్ జరగలేదని, పరీక్షను రద్దుచేయాల్సిన అవసరం లేదని కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం ఇవాళ విచారించింది. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం, సీబీఐ, ఎన్టీఏ తరఫు వాదనలను సుప్రీంకోర్టు విన్నది.

అదేవిధంగా ఈ కేసుకు సంబంధించి సీబీఐ తన నివేదికను సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందించింది. ప్రశ్నాపత్రం లీకేజీ విస్తృత స్థాయిలో జరగలేదని తన నివేదికలో సీబీఐ పేర్కొంది. ఈ కేసులో అన్ని వైపు వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. జూలై 18న తదుపరి విచారణ పూర్తి చేసి, అదేరోజు ఆదేశాలు ఇస్తామని సీజేఐ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది.

నీట్ యూజీ పరీక్షలో ఎలాంటి సామూహిక మాల్‌ప్రాక్టీస్ జరగలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టు అఫిడవిట్ సమర్పించింది. వచ్చే వారం నుంచి నీట్ యూజీ కౌన్సిలింగ్ కూడా ప్రారంభిస్తామని కోర్టుకు తెలిపింది. మే 4న టెలిగ్రామ్‌లో లీక్ అయినట్టుగా చూపిస్తున్న నీట్ యూజీ పరీక్ష పేపర్ ఫేక్ అని పేర్కొంటూ ఎన్టీఏ అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్షపై దుష్ప్రచారం కోసం టైమ్‌స్టాంప్ మార్చబడిందని పిటిషన్‌లో తెలిపింది.

## శ్రీవారి భక్తులకు అలర్ట్

- ఈనెల 18న అక్టోబర్ నెల దర్శన టికెట్లు విడుదల
- సాక్షాత్కార వైభవోత్సవాలు
- పెరిగిన భక్తుల రద్దీ



## విద్యుత్ ఛార్జీలు పెంచనని నేనెప్పుడన్నా..

- చంద్రబాబు వ్యాఖ్యల్ని వైరల్ చేస్తున్న వైసీపీ అనేక ఎన్నికల సభల్లోనూ
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీల పెంపుపై గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు

2

## ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..!

ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కేంద్ర బడ్జెట్ కు అనుగుణంగా పూర్తిస్థాయి బడ్దెట్ ను ప్రవేశపెట్టేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి నివేదికలు తీసుకున్నట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల వేళ నాలుగు నెలల కాలానికి ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరగబోయే సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు ప్రభుత్వ విప్ లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ కూడా హాజరయ్యారు. ఏర్పాట్లపై సమీక్షించారు.

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి అస్వస్థత

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అస్వస్థతకు గురయ్యారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) న్యూరో సర్జరీ విభాగంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేరారు. ఆయన వెన్ను నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. న్యూరో సర్జన్ డాక్టర్ అమోల్ రహేజా పర్యవేక్షణలో ఆయనకు చికిత్స జరుగుతోంది. ప్రస్తుతం ఆస్పత్రి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# బొంతపల్లిలో ఫ్లిప్ కార్ట్ అధ్వర్యంలో మెడికల్ క్యాంప్



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఫ్లిప్ కార్ట్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ కీర్తన మరియు అక్షిల్యా వైద్య బృందంచే మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ ఫ్లిప్ కార్డ్ వారు మారుమూల పల్లెలను ఎంపిక చేసుకోని పేద బీద బడుగు బలహీన వర్గాల వారికి సామాన్యులకు సైతం వైద్య సేవలు అందించడం గర్వించదగ్గ విషయమని ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కార్యక్రమంలో బీపీ,షుగర్,థైరాయిడ్ , దంత పరీక్షలు , కాళ్ల నొప్పులు , కీళ్ల నొప్పులు , చర్మవ్యాధులు , గర్భకోశ వ్యాధులు , సీజనల్ వ్యాధులు , పరిక్షలు జరిపి వాటికి సంభందించిన మందులను ఉచితముగా పంపిణి చేస్తున్నందుకు వారిని అభినందించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రముఖులు సురభి నాగేందర్ గౌడ్ , ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ,ఆలేటి సంజీవరెడ్డి , సద్ది విజయభాస్కర్ రెడ్డి , పొన్న బోయిన లక్ష్మీనారాయణ , శ్రీచూర్ణం చక్రపాణి , సురభి వినోద్ గౌడ్ సురభి నాగేష్ గౌడ్ ,రాంప్రసాద్ గౌడ్ ,మల్లన్న గారి శ్రీనివాస్ సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి ,ముద్దంగుల గోపాల్ సుంకరి శంకర్ తదీ తరులు పాల్గోన్నారు

# సంగారెడ్డిలో న్యాయవాదుల ధర్నా స్తంభించిన ట్రాఫిక్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్ పై ఏఎస్ఐ ఉమారెడ్డి చేసిన దాడిని ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం రోడ్డుపై బైఠాయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు రోడ్డుపై బైఠాయించి ఏఎస్ఐ ని ఉమ్మారెడ్డిని ఇమీడియట్లీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పార్టీ పక్షపాత పోలీసులు పోలీసు ఉద్యోగానికి పనికిరారని ఆయన తెలిపారు. జిల్లాలో న్యాయవాదులకే న్యాయం లేనప్పుడు సామాన్యుడికి ఎలా రక్షణ కల్పిస్తారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతమైన వరకే న్యాయం చేయని వారు సామాన్యుడికి న్యాయం చేయగలరని ఆయన ప్రశ్నించారు ఇలాంటి దొంగ ఏఎస్ఐలను ఉంచరాదని వెంటనే సస్పెండ్ చేసి ఇంటికి పంపియాలని తెలిపారు. సామాన్యులను పోలీస్ స్టేషన్లో ఇబ్బందులు పెడుతున్నారంటే ఇలాంటి ఏఎస్ఐ ఉండడం వల్లనే దాడులు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు.

# సంగారెడ్డి లో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జడ్పీ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి రాలిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జనాభా నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. జనాభా నియంత్రణ అంటే పొగరు లేక ఇద్దరు పిల్లలు ఉంటే చాలు అని అవగాహన అందరిలో ఉండాలని ఒకవేళ తెలియని వారు ఉంటే అందరికీ తెలిపి ఒకరు లేక ఇద్దరు పిల్లలతో సమానం చేసుకోవాలని తెలిపారు. హిందువుగానే ముస్లిం కానీ క్రిస్టియన్స్ గాని ప్రతి ఒక్కరు జనాభా నియంత్రణలో ఒక భాగమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి పాల్గొన్నారు. వైద్య సిబ్బంది తో కలిసి ఆసుపత్రి వరకు జరీరా ర్యాలీలో గాయత్రి దేవి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జనాభాను దృష్టిలో ఉంచుకొని ఒకరు లేదా ఇద్దరు పిల్లలను చాలించుకోవాలని ఆమె తెలిపారు ప్రపంచంలో అందరికీ బాధ్యత ఉండాలని ప్రపంచ జనాభా దినోత్సవం ఓం సందర్భంగా ఆమె తెలిపారు.

# టిజిఐఐసి చైర్మన్ పదవి దక్కడం సంతోషంగా ఉంది: నీలం మధు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ: టిజిఐఐసి చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డిని నీలం మధు హైదరాబాద్ బషీర్ బాగ్ లోని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ. పారిశ్రామిక ప్రాంతంగా చెందిన సంగారెడ్డి జిల్లాకు టిజిఐఐసి చైర్మన్ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బిజెపి కిసాన్ మోర్చా రైతు సత్యాగ్రహం దీక్ష.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు డిమాండ్లపై రైతు సత్యాగ్రహం దీక్ష ధర్నా కార్యక్రమం గురువారం చేపట్టారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ వర్షకాలం ప్రారంభమైన రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడు భోగి సంజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆన్సర్ లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ బే షర్టుగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచుతామని పెన్షన్లు ఇవ్వలేదు ఆ పెన్షన్లు కూడా నెలకు నెలకు ఇవ్వడం లేదు. అలాగే ఆడబిడ్డలకు 2500 ప్రతినెల ఇస్తామని అది కూడా మర్చిపోయారు గ్యాస్ సిలిండర్ అన్నారు అది కూడా ఇవ్వడం లేదు కరెంటు బిల్లులు అన్నారు అది కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది ఇంకా కొందరికి ఇవ్వడం లేదని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చేస్తున్నటువంటి తప్పులను సరిదిద్దుకోవడానికి రోజుకో మాట మారుస్తున్నారని ఆయన తెలిపారు. మెగా డీఎస్సీ ఎస్తామని విద్యార్థు కూర్చొని ఆయన హాయిగా తిరుగుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా రైతులు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంకుర హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



కూకట్ పల్లి జులై 11(వాస్తవ తెలంగాణ ) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నూతన 120 పడకల హాస్పిటల్ ను ప్రారంభించరు . భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాల నిర్వహణతో , అంకుర మరియు 9ఎం బై అంకుర తో , ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు ఒడిశాలో 14 ప్రపంచ స్థాయి కేంద్రాలను కలిగి ఉంది. లక్షలాది మంది విశ్వసించే అంకుర, ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా సన్నద్ధమైన, డిజిటలైజ్డ్ సెంటర్‌గా అభివృద్ధి చెందింది, అన్ని వయసుల మహిళలు మరియు పిల్లలకు సంబంధించిన పూర్తి ఆరోగ్య సంరక్షణ అవసరాలకు తగినట్లుగా సమగ్ర సంరక్షణను అందిస్తుంది. కొత్తగా ప్రారంభించబడిన హాస్పిటల్ ఆకట్టుకునే రరీతిలో 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, అసాధారణమైన వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్న అంకుర తమ నిబద్ధతను కొనసాగిస్తుంది. 2011లో ప్రారంభమైనప్పటి నుండి, కె పి హెచ్ బి అంకుర హాస్పిటల్, మహిళలు మరియు పిల్లలకు అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. ప్రత్యేకమైన అంబులెన్స్ సేవ మరియు నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్‌లు మరియు మహిళలు , పిల్లల కోసం పీడియాట్రిక్ రుమటాలజీ, ఇమ్యునాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెమటాలజీ, ఆర్థోపెడిక్స్ మరియు ఎండోక్రినాలజీ వంటి అరుదైన స్పెషాలిటీస్ కవర్ చేసే వివిధ సూపర్ స్పెషలిస్ట్‌ల బృందాన్ని సైతం కలిగి ఉంది అంకుర హాస్పిటల్ యొక్క ఈ సదుపాయాన్ని ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజ నరసింహ, కూకట్‌పల్లిలో మహిళలు మరియు పిల్లలకు అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఈ అత్యాధునిక సదుపాయం ఒక ముఖ్యమైన ముందడుగు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మహిళలు శిశు ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్‌మార్క్‌లను నెలకొల్పినందుకు మరియు తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఎంతో మంది రోగుల ప్రాణాలను కాపాడినందుకు అంకుర హాస్పిటల్స్ ఫర్ వుమెన్ అండ్ చిల్డ్రన్ మరియు 9ఎం బై అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు ఈటల రాజేందర్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , ఆరెకపూడి గాంధీ , కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్తప్రభా కర్ రెడ్డి, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాచర్ల జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాధవరం రోజా దేవి, కార్పొరేటర్, 122 వివేకానంద నగర్ కాలనీ డివిజన్, డాక్టర్ టి . రఘునాథ్ స్వామి, డిఎం హెడ్ ఆఫీస్ పాలుగోన్నారు.

# పెద్దమ్మ తల్లికి కుమ్మర్ల తొలి బోనం

## – తొలి బోనం సమర్పించన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుధ



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి తొలి బోనం సమర్పణ కార్యక్రమానికి తెల్లాపూర్ కుమ్మర మహిళ సంఘం ఆహ్వానం మేరకు బీహెచ్ఎల్ లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం లో బోనాల ఉత్సవంలో గురువారం సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ మున్సిపాలిటీ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అమ్మవారికి తొలి బోనం సమర్పించారు.

# ధ్వంసం చేసిన రోడ్డుకు మరమ్మతులు చేయించిన గ్రామస్తులు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం మంగంపేట నుంచి ఉట్ల వరకు ఉన్న లింకు రోడ్డును అజాద్ ఇంజినీరింగ్ పరిశ్రమ ప్రతినిధులు గురువారం ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి వెళ్లి మళ్లీ రోడ్డుకు మరమ్మతులు చేయించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ పరిశ్రమ రావడం తమకు సంతోషమేనని, కానీ ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం నడుచుకోవాలన్నారు.

# మహిళలకు ఉచిత వైద్య శిబిరం



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పోచమ్మ బస్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య బృందం మహిళలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ అనంతరం చైర్పర్సన్ వైద్య బృందంతో కలిసి కాలనీలో పర్యటించి అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సలహాలు, సూచనలు ఇచ్చారు.

# కేటీఆర్ ను కలిసిన భాస్కర్ యాదవ్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గారిని గురువారం మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తో కలిసి నగరంలోని కేటీఆర్ నివాసంలో ఆయనను కలిశాము. మేడ్చల్ లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగింది. మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ పాల్గొన్నారు.

# బాల కార్మికులతో పనులు చేయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ చౌరస్తా సమీపంలో ఉన్న రాందేవ్ కిరాణా దుకాణంలో పని చేస్తున్న 15ఏళ్ల లోపు బాల కార్మికుల్ని లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు గురువారం గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ బాబును అదుపులోకి తీసుకొని సంబంధిత యజమానిపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు. బాల కార్మికులతో పనులు చేయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను విద్యార్థులు జీవితాంతం గుర్తించుకుంటారు. డి అంజయ్య మండల విద్యాధికారి




సదశివ పేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశిపేట మండలంలోని నంది కంది ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా మరియు మండల విద్యాధికా విద్యాధికారిగా పని చేసి ఇటీవల పదవి విరమణ పొందిన డి అంజయ్యను మరియు ఐదు మంది ఉపాధ్యాయులు పాఠశాల నుండి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కేశవరావు, రామకృష్ణ, మాధవి లత అన్నపూర్ణ, చంద్రకళ ఉపాధ్యాయులను వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. భావి భారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, విద్యార్థులు ఉత్తమ బోధన చేసిన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచు కుంటారని విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. నంది కంది పాఠశాలకు ఇతర పాఠశాల నుండి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ ఉపాధ్యాయులు సిఆర్పిలు రాజేశ్వర్ ఝూన్సీ వెంకటరత్నం పాల్గొన్నారు.

## వార్డుల్లో పర్యటించి పారిశుద్ధంపై దృష్టి సాధించండి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలో అద్వాన్న పరిశుద్ధం పై మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ పై కలెక్టర్ వల్లూరు క్రాంతి ఫైరయ్యారు. సంగారెడ్డి లోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ ప్రతిరోజు ఉదయం వార్డుల్లో పర్యటించి శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ఆఫీసులో ఉసోని మున్సిపల్ అధికారులకు అది చేయండి ఇది చేయండి అంటే ఎవరు చేయరు కమిషనరే ప్రతివాడు తిరిగి ఎక్కడ ఏ సమస్యలున్నా వాటిపై దృష్టి సాధించాలని తెలిపారు. ప్రతి వార్డుల్లోనూ వీధి కుక్కలు ఎక్కువగా తిరిగే కాలనీలలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీధి కుక్కల సైరవి వారం గత మూడు రోజులుగా అనేక చోట్ల తిరిగితే చంటి పిల్లలను కుక్కలు కరుస్తున్నట్టుగా మాకు సమాచారం అందిందని ఆమె తెలిపారు. వీధి కుక్కల పై ప్రత్యేక దృష్టి సాధించాలని చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నాకాబంది ఎస్పి రూపేస్.




టి మాణిక్యం: సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పోలీసులు తెల్లవారుజామున నాలుగు గంటలకు ఏకకాలంలో నాకాబంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ చెన్నై రూపేష్ ఆదేశాల మేరకు ప్రధాన రహదారులకు మీదుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా నాగబంది స్పెషల్ డ్రైవ్ చేస్తే ఎలాంటి మాదకద్రవ్యాలు గాని డ్రగ్స్ గాని నగర ప్రాంతాలకు వెళ్లకుండా ఉంటాయని ఆయన వివరించారు. గంజాయి డ్రగ్స్ కల్తీ మద్యం మాదకద్రవ్యాలను గట్టి నిగబెట్టి వాటిని అరికట్టాలని లేకుంటే యువత ముందు ముందు చెడిపోయే అవకాశాలు ఉన్నాయని అలాంటివి జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



ప్రవీణ్: మెదక్ జిల్లా చేగుంట పట్టణానికి చెందిన రామానుజు తల్లి ,మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,ఈ కార్యక్రమం లో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్,మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, సీనియర్ నాయకులు విజయ పాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి చంద్ర రెడ్డి కి పూలమాలవేసి నివాళు లర్పించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ధత్తాత్రేయ నగర్ లో బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 33 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి మరియు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పాల్గొన్నారు.



ఈ కార్యక్రమం లో డా.ఎస్ మల్లారెడ్డి, రావుల శేషగిరి, గిరివర్ధన్ రెడ్డి,శేకర్ యాదవ్, సుధా, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, సదానందం,చండి శ్రీను , పి.రఘుపతి, కట్ట కుమార్, సాయినాథ్ నేత, పున్నా రెడ్డి, పరుశ వేణు,సతీష్,దుర్యోధన్ రావు, రాజేశ్వర్ చారీ,పులి బలరాం, ఝూన్సీ, సురేష్ గౌడ్, గరిగే శేఖర్, మహేందర్,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, సాయిలు, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కూన మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్,మానస్ గౌడ్, నాగరాజు, మహేష్, శ్రవణ్, వర్మ, వినోద్,రాజ్ కుమార్, ఈశ్వర్, శ్యామ్, శివ, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు పలు ఆహ్వానాలు, వినతులు....



ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సానుకూలంగా స్పందించారు.

## రేపు ద్విచక్ర వాహనాల వేలం పాట



జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈనెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకునే వారు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన అప్ సెట్ ధరలో 50 శాతం ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవచ్చని,అన్నారు.. ఇట్టి డిపాజిట్ వాహనం వేలంలో రానివారికి తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు

### ఎంపీ సౌగతా రాయ్ కి చంపేస్తామని బెదిరింపు కాల్స్

తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి సౌగతా రాయ్ ని చంపేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. ఓ హింసాత్మక ఘటన కేసులో ప్రధాన నిందితుడిగా టిఎంసి పార్టీ సీనియర్ నేత జయంత్‌సింగ్‌పై కేసు నమోదు చేసి.. పోలీసులు అరెస్టు చేశారు. జయంత్‌సింగ్‌ను త్వరగా విడుదల చేయాలని, లేకపోతే తనని చంపేస్తామని ఓ వ్యక్తి తనకు ఫోన్ చేసి బెదిరించినట్లు సౌగతా రాయ్ తెలిపారు.

# రైతుల సౌకర్యార్థం చెరువు మరమ్మత్తులు

**– సాంబయ్య పల్లి గ(ర)పెల్లి బిటి రోడ్డు నిర్మాణానికి కృషి**



ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

రైతులకు సక్రమంగా నీరు అందించేందుకు చెరువు మత్తడి మరమ్మత్తులకు కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం రోజున సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి గ్రామంలోని చెరువును రైతుల కోరిక మేరకు రైతులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గర్రెపల్లి చెరువు నుండి నీరు లీక్ అవుతోందని రైతులు సూచించిన దృష్ట్యా మైనర్ ఇరిగేషన్ చెరువు కట్టను అభివృద్ధి పరిచి మత్తడి వద్ద నీరు వృధా పోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి సిసి నిర్మాణం చేపడతామని అన్నారు త్వరలో సాంబయ్యపల్లి గొల్లపల్లి నుండి గర్రెపల్లి వరకు చెరువు కట్టను అభివృద్ధిపరిచి అద్భుతమైన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలు రాకపోకలు సాగించే విధంగా దశలవారీగా నిధులు కేటాయించి పనులు చేపడతామని సూచించారు. రాకపోకలు సాగించే విధంగా కట్టను అభివృద్ధి పరిచి రైతులకు నీరును సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు చెరువు కట్టను పర్యటగా కేంద్రంగా మలుస్తామని అభివృద్ధి పరుస్తామని ఊకదంపుడు ప్రచారాలు చేశారని కేవలం ఓట్ల కోసం ప్రచారాలు చేసి అభివృద్ధిని మరిచారని పేర్కొన్నారు. అభివృద్ధి పరచడమే గేయంగా పనిచేస్తామని రానున్న రోజుల్లో అద్భుతంగా రహదారులు ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం చర్యలు తీసుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో SRSP SE, EE, DE,AE కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్, పులి అనూష, ఇరిగేషన్ శాఖ అధికారుల తో పాటు రైతులు పలువురు పాల్గొన్నారు

# డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ (డి.హెచ్)ను హైదరాబాద్ కార్యాలయంలో కలిసిన

**– జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా...**



ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు 17, 514 మంది ఉన్నారని వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ (డి.హెచ్.) డాక్టర్ రవీందర్ నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏస్. సురేష్ గౌడ్, ఆయుష్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎన్ సి డి కౌన్సిలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి, టీబీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సోమేశ్వర్, న్యూట్రిషన్ కౌన్సిలర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గణేష్, బస్తీ దావాఖన సపోర్టింగ్ స్టాప్ రాష్ట్ర అధ్యక్షుడు సుమన్ , రాము , లోకేష్ , లావణ్య ,రాజు, టీబీ విభాగం వారు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపై వీధికుక్కలు దాడి చేస్తున్న పట్టించుకోరా?: హైకోర్టు



నియంత్రణపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. కుక్కల నియంత్రణకు వారంలోగా నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశించింది. అయి తే, ఉదాశీనంగా వ్యవహరిం చే వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించింది. పిల్లలతో పాటు జనాలపై కుక్కల దాడుల నేపథ్యంలో ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో గతంలోనూ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా మరణాలకు కారణమవుతున్న వీధికుక్కల నియంత్రణకు ఏం చర్యలు తీసుకున్నా రంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వీధికుక్కల నియంత్రణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని.. వ్యాక్సినేషన్ చేయడం లేదని.. సరైన ఆహారం లేకపోవడంతో జనాలపై దాడులు చేస్తున్నాయని ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. గతేడాది ఫిబ్రవరిలో హైద రాబాద్ బాగ్ అంబర్‌పేటలో పాఠశాల విదారిపె దాడి చేయగా.. మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యార్థి మృతి సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణలోకి తీసుకుంది. గత నెలలోనూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బిహార్ వలస దంపతుల ఆరేళ్ల కొడుకుపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఆసు పత్రిలో కన్నుమూశాడు. ఆయా ఘటనలపై బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి బాధ్యత తీరిందని భావించొద్దని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

అనుపమ్ త్రిపాఠి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని దేశించిన విషయం తెలిసిందే

## కరీంనగర్ లో బీజేపీ నాయకుడు బండి సంజయ్ అభిమానులు కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేశారు



కరీంనగర్ త్రినేత్రం న్యూస్ ప్రతినిధి: కరీంనగర్ లో బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమార్ ఎంపీ హోం శాఖ పుట్టినరోజు ఈరోజు జరుపటం జరిగింది బాబా టెంపుల్ లో పండ్ల దానం చెట్ల పంపకం అసెంబ్లీ కన్వీనర్ దుబాల శీనువాసు తదితది బిజెపి నాయకులు తో జన్మదిన వేడుకలు జరుపబడింది

# జర్నలిస్టుపై దాడి చేసిన అధికారిపై చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ హామీ ఇచ్చారు

హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీలో జీ తెలుగు రిపోర్టర్ శ్రీ చరణ్‌పై దాడికి పాల్పడిన సీఐ రాజేందర్‌తో పాటు ఇతర అధికారులపై చర్యలు తీసుకుంటామని జర్నలిస్టుల ప్రతినిధి బృందంతో సమావేశమైన తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ గురువారం హామీ ఇచ్చారు. బుధవారం డీఎస్సీ పరీక్ష నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగిన ఈ ఘటనపై జర్నలిస్టు సంఘాలు, రాజకీయ నేతల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.జీ తెలుగు న్యూస్ చీఫ్ ఎడిటర్ భరత్‌తో కూడిన ప్రతినిధి బృందం జీ తెలుగు రిపోర్టర్ శ్రీ చరణ్‌కు సంబంధించిన వీడియో సాక్ష్యాలను సమర్పించింది. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ పరీక్ష నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనను చరణ్ కవర్ చేస్తున్నప్పుడు ఇద్దరు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్లు అతన్ని బలవంతంగా పోలీసు వాహనంపైకి లాగి అదుపులోకి తీసుకున్నారు. ఆగ్రహాన్ని జోడిస్తూ, చరణ్ నిర్బంధానికి సంబంధించిన ఫుటేజీని తొలగించాలని సీనియర్ పోలీసు అధికారి కెమెరా సిబ్బందిని డిమాండ్ చేసినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. టీవీ9 తెలుగు, 10టీవీ సహా ఇతర తెలుగు ఛానెల్‌ల జర్నలిస్టులను కూడా నిరసనలను కవర్ చేయకుండా అడ్డుకున్నారు. ఈ ఘటన ఒక్కటేమీ కాదు. ఈ నెల ప్రారంభంలో, ఒక RTV కెమెరాపర్సన్ నిరాహారదీక్షను కవర్ చేయడానికి గాంధీ ఆసుపత్రిలోకి ప్రవేశించకుండా నిషేధించారు. ఇదిలావుండగా, స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడిని విమర్శిస్తూ వాట్సాప్ సందేశాన్ని పోస్ట్ చేసినందుకు తొర్రూరు పోలీసులు పట్టుకుని తీవ్ర చిత్రహింసలకు గురిచేసిన గిరిజన యువకుడు మాలోత్ సురేష్ బాబుకు సంబంధించిన మరో ఆందోళనకరమైన కేసును %దీ=ా% వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు హైలైట్ చేశారు. ఈ ఘటనలు పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆందోళనలు, తెలంగాణలో జర్నలిస్టులపై పెరుగుతున్న దౌర్జన్యాలు. జర్నలిస్టులను అరెస్టు చేయడం దారుణమని, పత్రికా స్వేచ్ఛను ఉల్లంఘించడమే కాకుండా పోలీసుల చర్యలను కేటీఆర్ ఖండించారు. జర్నలిస్టులు నిరసనలను కవర్ చేయడం నేరమా అని ప్రశ్నించిన ఆయన, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని ఉద్ఘాటించారు. డీజీపీ జోక్యం చేసుకుని ఇలాంటి అక్రమాలకు స్వస్తి పలకాలని కేటీఆర్ కోరారు. కొంతమంది అధికారులు తాము పాలకవర్గానికి సేవ చేస్తున్నామని విశ్వసిస్తున్నప్పటికీ, వారి చర్యలు రాష్ట్ర పోలీసు శాఖ యొక్క సమగ్రతను దెబ్బతీస్తున్నాయని మరియు చట్ట అమలుపై ప్రజల నమ్మకాన్ని సన్నగిల్లుతున్నాయని ఆయన నొక్కి చెప్పారు.

పోలీసులు చట్ట పరిధిలో పని చేయాలని, పౌరుల హక్కులను కాపాడాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి టి హరీష్ రావు ఈ భావాలను ప్రతిధ్వనించారు, పోలీసుల చర్యలను "నిరంకుశత్వం" మరియు మీడియా హక్కులపై ప్రత్యక్ష దాడి అని ముద్ర వేశారు. అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఇరువురు నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఆందోళనపై డీజీపీ సానుభూతితో స్పందించి జర్నలిస్టుపై దాడికి పాల్పడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు సిఫార్సు చేశారు.

# శ్రీవారి భక్తులకు అలర్ట్

తిరుమల శ్రీవారి అక్టోబర్ నెల దర్శన టిక్కెట్లను జులై 18 నుంచి విడుదల చేయనుంది. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) గురువారం పేర్కొంది. మరోవైపు భక్తులకు ఇచ్చే అన్న ప్రసాదాల నాణ్యత పెంచామని టీటీడీ అధికారులు తెలిపారు. మరోవైపు గత మూడు రోజులుగా తిరుమలలో భక్తులు రద్దీ కూడా పెరిగింది. మూడు రోజుల పాటు జరిగే సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవ సమేత కళ్యాణ వెంటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, తేనే, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. రాత్రి ఏడు గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రెండో రోజు హనుమంత వాహనంపై, మూడో రోజు గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. మరోవైపు తిరుమలకు యాత్రికుల రద్దీ పెరిగింది. గత మూడు రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తుంది. 31 కంపార్ట్‌మెంట్‌ల్లో యాత్రికులు వేచి ఉంటున్నారు. అలాగే యాత్రికుల సర్వదర్శనానికి కనీసం 18 గంటల సమయం పడుతోంది. బుధవారం ఒక్కరోజే 73,353 మంది యాత్రికులు దర్శించుకున్నారు. అందులో 28,444 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. బుధవారం ఒక్కరోజే టీటీడీకి రూ.3.05 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది. ప్రతిరోజు శ్రీవారి దర్శనానికి దేశ విదేశాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు ఇచ్చే అన్న ప్రసాదాల నాణ్యత పెరిగిందని టీటీడీ ఈవో జే.శ్యామల రావు తెలిపారు. జేఈఓ వీరబ్రహ్మంతో కలిసి ఈవో శ్యామలరావు తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రతి రోజు రెండు లక్షల మందికి అన్న ప్రసాదాలు అందిస్తోన్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. అన్న ప్రసాదాలు రుచికరంగా, నాణ్యతగా ఉండేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్నప్రసాదాలు తయారీ భవనంలో అధునాత శాస్త్ర, సాంకేతికను ఉపయోగించి కూరగాయలు, ముడి సరుకుల నిల్వ, పారిశుద్ధ్యం, ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు అధికారులను నియమించామని తెలిపారు. పది నుంచి పదిహేనేళ్ల క్రితం నాటి అన్న ప్రసాద తయారీ యంత్రాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త యాంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ పెరుగుదలకు అనుగుణంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే అన్న ప్రసాద విభాగంలో పని చేసే సిబ్బందిని పెంచుతామని అన్నారు. ఇప్పటికే దేశంలోని ప్రముఖ చెఫ్‌లు, క్యాటరింగ్ నిపుణులతో కూడిన కమిటీ సమగ్ర నివేదిక ఇచ్చిందని, ఈ నివేదికను పరిగణలోకి తీసుకుని చర్యలు చేపటడతామని ఈవో శ్యామలరావు తెలిపారు. టీటీడీ సీరియస్ తిరుమల శ్రీవారి సర్వదర్శనం క్యూ లైన్ లో దర్శనానికి వెళ్తూ కొందరు తమిళ యూట్యూబర్లు భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా తీసిన ప్రాంక్ వీడియో హేయ మైన చర్య అని టీటీడీ తీవ్రంగా ఖండించింది. ారాయణగిరి షెడ్స్ లోని క్యూ లో వెళ్తూ మరో కంపార్టుమెంట్ తాళాలు తీసే ఉ ద్యోగిలా కొందరు యూట్యూబర్లు ఒక ప్రాంక్ వీడియో ని క్రియట్ చేశారు.

.

కంపార్ట్మెంట్ లో నిరీక్షిస్తున్న భక్తులు ఆ తాళాలు తీసే వ్యక్తిని టీటీడీ ఉద్యోగిగా భావించి ఒక్కసారిగా పైకి లేవగానే వెంటనే కంపార్టుమెంట్ నుంచి వెకిలిగా నవ్వుతూ పరుగులు పెట్టే ఆ యూట్యూబర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా తమిళనాట వైరల్ అయ్యింది. సాధారణంగా నారాయణగిరి షెడ్స్ దాటి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ప్రవేశించక ముందే భక్తులనుండి మొబైల్స్ డిపాజిట్ చేయడం జరుగుతుంది. నిత్యం భక్తుల గోవింద నామాలతో మారుమ్రోగే తిరుమల కంపార్ట్మెంట్లలో, వారి మధ్యనే ఉండి ఒకరిద్దరు ఆకతాయిలు చేసిన ఈ వికృత చేష్టలతో భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయి. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీటీడీ హెచ్చరించింది.

# విద్యుత్ ఛార్జీలు పెంచనని నేనెప్పుడన్నా..

ఏపీలో వైసీపీ ప్రజల ఆగ్రహానికి గురవ్వటంలో విద్యుత్ ఛార్జీలు పెంపుదల కూడా ఒక కారణం. ఐదేళ్లలో దాదాపు ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. దీంతో ప్రజలపై విద్యుత్ భారాలు పెరిగాయి. ప్రతిపక్షంలో ఉండగా టీడీపీ బాదుడే బాదుడు నిరసన కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఛార్జీల పెంపుకు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని, వీలైతే తగ్గిస్తామని టీడీపీ నేతలు ప్రకటనలు చేశారు. అనేక ఎన్నికల సభల్లోనూ, అంతకు ముందు జరిగిన అనేక బహిరంగ సభల్లోనూ స్వయాన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీల పెంపుపై గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారు. 2023 ఆగస్టు 15న విశాఖపట్నంలో విజన్-2047 డాక్యుమెంట్‌పై ప్రెజెంటేషన్ సందర్భంగా ప్రతిపక్షనేతగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని, వీలైతే తగ్గిస్తామని అన్నారు. 2024 జనవరి 10న కృష్ణా జిల్లాలోని తిరువూరులో జరిగిన రా...కదలి రా బహిరంగ సభలో కూడా తాము అధికారంలోకి వస్తు విద్యుత్ ఛార్జీలు పెంచమని చంద్రబాబు ప్రకటించారు. ఇవి ఉదాహరణలు మాత్రమే అనేక బహిరంగ సభల్లో చంద్రబాబు విద్యుత్ ఛార్జీలపై మాట్లాడారు. ఎన్నికల సభల్లో కూడా నాణ్యమైన విద్యుత్ రావాలంటే, విద్యుత్ ఛార్జీలు పెరగకుండా ఉండాలంటే టీడీపీ, జనసేన ప్రభుత్వం రావాలని, వైసీపీ పోవాలని పిలుపు ఇచ్చారు. అలాగే టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో కూడా విద్యుత్ రంగానికి సంబంధించిన విభాగంలో సోలర్ పవర్ ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఆ రకంగానే గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం చిత్తుగా ఓటమి చెందింది. భారీ మెజార్టీతో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది.




నేపథ్యంలో గత వైసీపీ పాలనలోని వివిధ అంశాలపై చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేస్తున్నారు. ఈనెల 9వ తేదీ (మంగళవారం)నవిద్యుత్ రంగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసిందని విమర్శించారు. పేదవాడు...పెత్తందారుడు అనే జగన్ అనే పెత్తందారుడు పేదలపై తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి భారాలు వేశాడని విమర్శించారు. గత ప్రభుత్వంలో రూ. 47,741 కోట్ల నష్టం జరిగిందని, విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జీలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు సమాధానం ఇస్తూ తానెప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచమని అన్నానంటూఎదురు ప్రశ్న వేశారు. ఎన్నికల సమయంలో మీరు ట్రూఅఫ్ ఛార్జీలు, అదనపు ఛార్జీలు రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆ ఛార్జీలను రద్దు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇది ఎక్కడికి పోతుందో తెలియదని, అప్పులే అంత ఉంటే విద్యుత్‌ను కొనుగోలు చేయలేకపోతే, బొగ్గు (కోల్) కొనుగోలు చేయలేకపోతే మళ్లీ ఎక్కడికి పోతాం. పవర్ ఇవ్వలేమని అన్నారు. బాబు వ్యాఖ్యలపై వైసీపీ విమర్శలు గుప్పిస్తుంది. సోషల్ మీడియాలో అప్పటి వ్యాఖ్యలు, ప్రస్తుత వ్యాఖ్యలతో కూడిన వీడియోను వైరల్ చేస్తుంది.

### ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు

జమ్మూకశ్మీర్ లోనో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కరువా, ఉధంపూర్, దోడా జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలు మోహరించాయి. అధికారులు స్నిఫర్ డాగ్‌లను రంగంలోకి దించారు.కథువా ఘటనలో 60 మంది ఉగ్రవాదులకు సహాయం చేసినట్లు అనుమానిస్తున్నారు.

# వార్షిక ఆదాయ లక్ష్యాలను చేరుకోండి

అదనంగా, ఫైనాన్స్ మంత్రి భట్టి విక్రమార్క ప్రతి శుక్రవారం వారానికోసారి సమావేశాలు నిర్వహించి ఆయా శాఖల పురోగతిని అంచనా వేయనున్నారు. జీఎస్టీ ఆదాయాన్ని పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్ర సందర్శనలు మరియు సమగ్ర తనిఖీలు. జీఎస్టీ చెల్లింపుల్లో ఎలాంటి వెసులుబాటు చూపవద్దని సీఎం ఉద్ఘాటించారు. అనే విషయాలను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు పెట్రోల్ మరియు డీజిల్‌పై వ్యాట్ నుండి తగ్గిన ఆదాయానికి ప్రత్యామ్నాయంగా విమాన ఇంధనంపై పన్నులను సవరించే అవకాశం. మద్యం విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నా వాటి ద్వారా ఆదాయం గణనీయంగా పెరగకపోవడానికి గల కారణాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు ఎన్నికల కాలంలో. అక్రమ మద్యం రవాణాను అరికట్టడంతోపాటు ఆదాయాన్ని పెంచడంపై చర్చించారు నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను నియంత్రించడం. డిస్టిలరీల నుంచి మద్యం రవాణాను పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూల వాతావరణంపైనా సమావేశంలో చర్చించారు రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ మరియు మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటివి. అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాల వల్ల రాబోయే నెలల్లో వాణిజ్య మరియు నివాస నిర్మాణాలు పెరుగుతాయి.

# ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..!

ఈ అసెంబ్లీ సమావేశాలు వారం రోజుల పాటు సాగనున్నాయి. ఈనెల 23 న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. రాష్టానికి కేటాయింపులు బట్టి పూర్తిస్థాయి బడ్జెట్ ను సిద్ధం చేయనున్నారు. ఈనెల 25 లేదా 26 న పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.ఈ బడ్జెట్ సమావేశాల్లో రైతు భరోసా,రైతు రుణమాఫీ వంటి కీలక అంశాలపై వాడీవేడి చర్చ జరిగే అవకాశం ఉంది. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మరింత లోతుగా చర్చ జరగనుంది. ఇక రైతుభరోసా స్కీమ్ పై సభ్యుల నుంచి పలు సూచనలను స్వీకరించనుంది. అయితే వానాకాలం సాగు ప్రారంభమైనప్పటికీ.... పంట పెట్టుబడి సాయం అందించకపోవటంపై ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రైతులకు పంట పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. మంత్రివర్గం ఉప సంఘం ఏర్పాటుతో పాటు రైతు భరోసా నిబంధనలపై శాసనసభలో లోతుగా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇక కొత్త ఆర్వోఆర్ చట్టం, తెలంగాణ చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై కూడా ఈ సమావేశాల్లో చర్చకు రానున్నాయి. ఇక ప్రభుత్వం వైపు నుంచి పలు కీలక బిల్లలను సభ ముందుకు తీసుకువచ్చే ఛాన్స్ ఉంది. 6 గ్యారెంటీల అమలు,నిరుద్యోగుల ఆందోళన, లా అండ్ ఆర్డర్ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అసెంబ్లీ వేదికగా ప్రశ్నించే అవకాశం ఉండగా%ా% అదే స్థాయిలో సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు కూడా సిద్ధమవుతున్నారు. గత అసెంబ్లీ సమావేశాలే హాట్ హాట్ గా సాగిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి మరింత చర్చ జరిగే అవకాశం ఉంది. గత సమావేశాల్లో ప్రభుత్వం, పలు రంగాలకు సంబంధించి శ్వేతపత్రాలను సభ ముందు ఉంచుంది. దీనిపై వాడీవేడీగా చర్చ సాగింది.

మరోవైపు బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. దీంతో సభలో బీఆర్ఎస్ సభ్యుల సంఖ్య కూడా తగ్గింది. ఈ వారంలోపు గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హస్తం కండువా కప్పుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫలితంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య మరింతగా పడిపోనుంది. ఈ నేపథ్యంలో సభలో . ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తికరంగా మారింది

# తెలంగాణకు మరో అమెరికా దిగ్గజం..




తెలంగాణకు భారీ పరిశ్రమలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పలు దిగ్గజ కంపెనీలు.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టగా.. ఇప్పుడు.. అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్‌వర్క్ కూడా తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణలో ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మైక్రోలింగ్ నెట్‌వర్క్ ముందుకొచ్చినట్టుగా.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభిస్తుందని చెప్పుకొచ్చారు. గురువారం (జులై 11న) రోజున సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులతో పాటు.. భారతీయ భాగస్వామి పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను మైక్రోలింగ్ నెట్‌వర్క్ ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ క్లస్టర్ ఏర్పాటు వల్ల 700 మందికి ఉపాధి లభించే అవకాశాలున్నాయని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన సమయంలో.. మైక్రోలింక్ నెట్ వర్క్ యాజమాన్యంతో జరిపిన చర్చలు సఫలమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అనంతరం.. తెలంగాణలో పెట్టుబడులకు అంగీకరించిందని మంత్రి తెలిపారు. డేటా ట్రాన్స్‌మిషన్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్‌వర్క్ గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఇప్పుడా కంపెనీ పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు.

తెలంగాణలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇలాంటి దిగ్గజ కంపెనీలు రావటం వల్ల వాళ్లందరికీ మంచి అవకాశాలు దొరుకుతాయని చెప్పుకొచ్చారు. కాగా.. మైక్రోలింక్ నెట్‌వర్క్ సమావేశంలో.. పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు, డైరెక్టర్ నమ్రుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డెనిస్ మొటావా,సియాన్ ఫిలిప్స్, జో జోగ్బి, అశోక్ పెర్సోత్తమ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్స్ తో భారత్ లో లావా బ్లేజ్ ఎక్స్ 5జీ లాంచ్



# ఆరోగ్యం

## ముఖంపై వయస్సు పైబడిన ఛాయాలను కనపడకుండా ఉండటానికి వివిధ రకాల చర్మాల వారు వాడవలసిన మాస్కులు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): లింగబేధం లేకుండా వయస్సు మీద పడుతున్న కొద్దీ ఎదురయ్యే చర్మ సమస్యలు , మన అందరిని ఆందోళనకు గురిచేస్తాయి. కానీ ఈ వయస్సుకు సంబంధించిన సమస్యలు పెద్దవారిలో మాత్రమే కాకుండా, చిన్నవారిలో కూడా కలుగుతాయి.వయస్సు మీద పడుతున్న కొద్దీ, కేవలం ముడుతలే కాకుండా , నల్ల మచ్చలు, కాంతివిహీనమైన చర్మం, అసమాన మేనిఛాయ, పగిలిన చర్మం, తీర్చుకున్న చర్మ రంధ్రాల వంటి సమస్యలు ఎదురవుతాయి.ఇటువంటి వృద్ధాప్య ఛాయలకు , పర్యావరణ కాలుష్యం, సూర్యుని తీవ్ర కిరణాలు,అధిక మద్యపానం, అధిక ధూమపానం, జీవనశైలి మొదలైనవి కారణమవుతాయి.నేడు, ఈ సమస్య నివారణకు, వ ృద్ధాప్య ఛాయలతో పోరాడేందుకు మార్కెట్ లో ఎన్నో రకాలైన ఉత్పత్తులు ఉన్నాయి. కానీ వీటిలో చర్మంకు హాని కలిగించే రసాయనాలు అధిక మొత్తంలో ఉంటాయి. అందువలన, వ ృద్ధాప్య సంకేతాలను పోరాడటానికి సహజ నివారణ చర్యలు పాటించడం ఎల్లప్పుడూ శ్రేయస్కరం.ఈ వ్యాసం ద్వారా, వివిధ చర్మ రకాలకు తగిన, వ ృద్ధాప్య ఛాయలతో పోరాడే కొన్ని మాస్కులను గురించిన సమాచారం మీకు అందిస్తున్నాము. మీ చర్మం తరహా ప్రకారం వీటిలో ఒకదాన్ని ఎన్నుకుని వ ృద్ధాప్య ప్రారంభ సంకేతాలతో పోరాడటానికి సిద్ధంకండి.జూలై 2018లో మీ ప్రేమ పరంగా రాశిచక్ర ఫలితాలు ఎలా ఉన్నాయో తెలుసా? జిడ్డు చర్మం కొరకు:కోడిగ్రుడ్డులోని తెల్లసొన:కోడిగ్రుడ్డులోని తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మార్చడం ద్వారా, పెద్ద చర్మరంధ్రాలను చిన్నవిగా చేస్తాయి. తెల్లసొన, చర్మాన్ని టోన్ చేసే లక్షణాలను కలిగి ఉన్నందున, జిడ్డు చర్మం కలిగిన వారికి మరింత లాభం చేకూరుస్తుంది.వాడే విధానం: ముందు గుడ్డు తెల్లసొనను వేరు చేయండి. మృదువైగా మారేంత వరకు గుడ్డు తెల్లసొనను గిలక్కొట్టండి. ముఖాన్ని శుభ్రపరుచుకుని, తెల్లసొనను ఒక పల్చని పొరగా రాసుకోండి. ముఖం మొత్తంగా సమానంగా ఉందని నిర్ధారించుకోండి. మాస్కును 30 నిముషాల పాటు ఆరనిచ్చి, తర్వాత సాధారణ నీటితో కడుక్కోండి. తేనె, పెరుగు మరియు గులాబీ మాస్కు:తేనె చర్మానికి తేమనందివ్వడానికి సహాయపడుతుంది. పొడిబారి ,పగిలిన చర్మాన్ని నివారించడానికి సహాయపడుతుంది. పెరుగు ఛాయతగ్గి, నిర్జీవంగా మారిన చర్మంను కాంతివంతంగా మార్చడంలో సహాయపడుతుంది.వాడే విధానం:ఈ యాంటీ ఏజింగ్ ప్యాక్ తయారు చేయడానికి, మీరు రెండు టేబుల్ స్పూన్ల చిక్కని పెరుగు, ఇక టేబుల్ స్పూన్ తేనె మరియు కొన్ని గులాబీ రేకులు అవసరం అవుతాయి. ఒక గిన్నెలో తేనె మరియు పెరుగు తీసుకుని కలిపి బాగా కలపాలి. కొన్ని తాజా గులాబీ రేకులు నలిపి, పెరుగు-తేనె మిశ్రమంలో వేయండి. ఈ ప్యాక్ ను మీ ముఖంపై సమానంగా రాసుకోండి. ప్యాకును ఆరనిచ్చి తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఎండకు కమిలిన చర్మం కొరకు:టొమాటో మరియు కలబంద మాస్క్:కలబందలో యాంటిఆక్సిడెంట్లు కలిగి ఉంటుంది. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడతాయి. అయితే టొమాటో సూర్యుడి ప్రభావం వలన కమిలిన చర్మంపై నలుపుదనం తగ్గించడానికి సహాయపడుతుంది.వాడే విధానం:మీకు ఈ మాస్కును తాయారు చేయడం కొరకు ఒక టొమాటో మరియు రెండు టేబుల్ స్పూన్లు కలబంద గుజ్జు అవసరం అవుతాయి. ముందుగా, టొమాటోను గుజ్జు చేయాలి. తరువాత టొమాటో గుజ్జులో కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. మీరు మార్కెట్లో లభించే తాజా కలబంద గుజ్జును కూడా ఉపయోగించవచ్చు.మీ ముఖం మీద ఈ ప్యాక్ ను రాసుకుని 15-20 నిమిషాలు పాటు ఆరనివ్వండి. తరువాత, నీటితో శుభ్రం చేసుకోవాలి. మంచి ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ ప్యాక్ ను ఉపయోగించండి.



## అద్భుతమైన షవర్ అనుభూతిని మీకు అందించే రహస్యం, మా గుప్పెట్లో!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): పగలంతా అలసిపోయి ఇంటికి చేరిన తర్వాత, మీరు చక్కని షవర్ బాత్ ద్వారా ఉపశమనం పొందాలనుకుంటారు. శరీరాన్ని తాకుతూ కిందికి జారే నీటి ధారలు మనలో అలసటను చిటికెలో మటుమాయం చేస్తాయి. అయితే, మీ మనసును మరియు శరీరాన్ని తెలికపరిచే ఈ అనుభవాన్ని, కొన్ని కారణాలు నాశనం చేస్తాయని ఎప్పుడైనా గ్రహించారా?%+=ాాఎజు% షవర్లకు మారండి, అప్పుడు తేడాను మీరే గమనిస్తారు. ఖచ్చితత్వము మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తయారు చేయబడిన %+=ాాఎ% షవర్ హెడ్లు, షవర్ నాజిల్స్ లో మురికి పేరుకుపోవడం, నీరు అసమానంగా పంపిణీ అవటం, నీటి పీడనం తగ్గడం వలన నీటి ప్రవాహం తగ్గడం మరియు అనేక ఇతర షవర్-సంబంధిత సమస్యలను అధిగమించే విధంగా తయారు చేయబడినాయి.షవర్ ద్వారా స్నానం చేసేటప్పుడు మీరు ఆశించే ప్రాధాన్యతలు వేరుగా ఉండవచ్చు. మీరు చేసే స్నానం మరింత తాజాదనం మరియు సంత ృప్తితో కూడుకుని ఉండాలంటే, మీరు పరిగణించవలసిన కొన్ని ప్రామాణిక నాణ్యత ప్రమాణాలు ఉన్నాయి.అద్భుతమైన షవర్ అనుభూతిని మీకు అందించే రహస్యం, మా గుప్పెట్లో! 1. షవర్ ఇంజిన్అవును, మీరు సరిగానే చదివారు! షవర్ ఇంజిన్ విధానం ద్వారా %+=ాాఎజు%, స్నానం విషయంలో మీరు 'రాజీపడాల్సిన' అవసరం లేకుండా చేస్తుంది. వారు మీకు ప్రామాణికమైన షవర్ అనుభవాన్ని అందిస్తున్నారు. వారి ఆధునిక షవర్ ఇంజిన్లు, నాజిల్ ను పూడుకోకుండా చేసి, మీరు షవర్ చేసుకున్న ప్రతిసారీ ఒకే విధమైన నీటి ప్రవాహాన్ని కలుగజేస్తుంది. రేఖాగణిత సూత్రాలను అనుసరించి, ప్రతి నీటి బొట్టు యొక్క స్పర్శ మీకు మీలో మంచి అనుభవం కలిగించేలా రూపొందించారుఅదనంగా, ఈ షవర్ హెడ్లలో ఉండే ఒకే ఉదుటున శుభ్రం చేసే ఎజు% స్పీడ్ క్లీన్ సాంకేతికత ఉన్నందున, షవర్ హెడ్ ను చాలా త్వరగా మరియు సులభంగా శుభ్రం చేయవచ్చు. 2. తక్కువ నీటి ఒత్తిడి ఒక సమస్య? ఇక మీదట కాదు!వేగవంతమైన పనితీరుకు ప్రసిద్ధి చెందిన, %+=ాాఎజు% షవర్లు నీటి ఒత్తిడి తక్కువగా ఉన్నప్పటికీ, గొప్ప అనుభవం అందిస్తాయి. వారి షవర్ రేంజ్, 'టెంపెస్టా' నీటి ఒత్తిడి తక్కువగా ఉన్నప్పటికీ, సంత ృప్తికరమైన షవర్ స్నానం చేసిన అనుభూతి కలిగిస్తాయి. అలా అయితే, మీ స్నానానికి ఈ షవర్లే పరిపూర్ణన ఎంపిక కదా? 3. చూడటానికి ఎల్లప్పుడూ కొత్తగా మెరుస్తూ ఉంటాయి.%+=ాాఎజు% షవర్లకు అంత మంచి పేరు రావడానికి ప్రధానమైన కారణం, ఏళ్ళు గడిచినా కూడా చూడటానికి కొత్తగా కనిపించడమే! మిగిలిన షవర్లతో పోలిస్తే, దీనిలో 10 రెట్లు ఎక్కువ స్క్రాచ్ రెసిస్టెన్స్, 3 రెట్లు ఎక్కువ పటిష్టత మరియు 100% తుప్పు నిరోధకతను కలిగి ఉంటుంది. అందువలన, ఎప్పటికి కొత్తగా కనిపిస్తుంది. వీటికి తుప్పు పట్టనందున దీర్ఘ కాలంలో, మీరు ప్లంబింగ్ పై వెచ్చించే సొమ్మును ఆదా చేస్తుంది. 4. అన్ని నాజిల్స్ ద్వారా నీటి పంపిణీ సమానంగా ఉంటుంది%+=ాాఎజు% వారు అన్ని నాజిల్స్ ద్వారా నీరు సమానంగా పంపిణీ అయ్యేట్టుగా, షవర్ హెడ్లను తయారు చేస్తారు. వీటి ద్వారా జరిగే స్థిరమైన మరియు బలమైన నీటి పంపిణీ, మిమ్మల్ని సంత ృప్తిపరుస్తుంది. ఖచ్చితత్వంతో నీటిని విడుదల చేసే విధమైన సాంకేతికను పొందుపరచడం వలన నీరు సమానంగా మరియు ఎక్కువ వైశాల్యంలో కురిసి, మీకు ఆహ్లాదకరమైన స్నానానుభవాన్ని అందిస్తుంది. 5. ఈ షవర్లను ఉపయోగించండి, నీటిని ఆదా చేయండి.నీటిని వ ృధా చేయకుండా, పర్యావరణానికి మేలు చేసే విధంగా %+=ాాఎజు% స్నాన ఉపకరణాలు మీకు ఉపయోగపడతాయి. షవర్ హెడ్లోనికి గాలిని లాక్కుని, సంవత్సరానికి 20,000 లీటర్ల నీటిని ఆదా చేసేందుకు ఉపకరించే వినూత్న సాంకేతికతను %+=ాాఎజు% వారు ప్రవేశపెట్టారు. మరో విధంగా చెప్పాలంటే, %+=ాాఎజు% షవర్ హెడ్లను ఎంచుకుంటే మీరు 40% తక్కువగా నీటిని వాడుకున్నట్లే!6. ఎల్లప్పుడూ భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.షవర్ ద్వారా వేడి నీటి స్నానం చేయదలచి, పొరపాటున ఒళ్ళు కాల్చుకోవడం గురించి మనం విని ఉన్నాం. ఈ తరహాలో పలు ప్రమాదకర సంఘటనలు జరిగిన సందర్భాలు కోకొల్లలు. దీనిని నివారణకు %+=ాాఎజు% అధునాతన సాంకేతికతను వాడి, వేడి నీటి ఉష్ణోగ్రత (%+=ాాఎజు% టర్బోస్టాట్ టెక్నాలజీని ఉపయోగించి) ను నియంత్రించడానికి, ఒక వినూత్నమైన శీతలీకరణ ఛానల్ ద్వారా మళ్లించడం ద్వారా (గ్రో కూల్ టచ్ టెక్నాలజీని ఉపయోగించి),నీటి వెలుపలి ఉపరితలం అధికంగా వేడెక్కకుండా చేసి, ఒళ్ళు కాలకుండా ఉండేవిధంగా హామీ ఇస్తుంది. 7. వివిధ షవర్ ఆప్షన్లుఅలసటతో గడిచిన మీ రోజు నుండి మసాజ్ ద్వారా ఉపశమనం పొందాలనుకుంటే, మీ వంటి వారిని ఉద్దేశించి తయారు చేసినదే %+=ాాఎజు% బొకోమా స్ప్రే. వేలికొనలతో మసాజ్ చేసిన అనుభూతిని కలిగించి, మీలోని ఒత్తిడిని చిటికెలో మటుమాయం చేస్తుంది. అంతేకాక, వీరు ఎయిర్-ఇన్ఫ్యూజ్డ్ %+=ాాఎజు% రైన్ %ూ%2 స్ప్రే ,జెనరస్ ??రైన్ స్ప్రే, జెంటిల్ ప్యూర్ స్ప్రే మరియు బబ్లీ షాంపైన్ స్ప్రే వంటి వివిధ మోడళ్లను అందిస్తున్నారు. మీరు మీ అవసరానికి అనుకూలమైన షవర్ హెడ్ ఏదో నిర్ణయించుకుని, అద్వితీయమైన అనుభవాన్ని పొందండి.

## గర్భిణీ స్త్రీలు నిమ్మరసం తాగడం వలన కలిగే పది ప్రయోజనాలు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): గర్భిణిగా ఉన్నప్పుడు నిమ్మరసం తాగడం వలన కలిగే ప్రయోజనాలు మీకు తెలుసా? గర్భధారణ అనేది ఆనందకరమైన సందర్భం, అదే సమయంలో చాలా సవాళ్ళతో కూడుకుని ఉంటుంది. కనుక గర్భధారణ సమయంలో మహిళలు ఆరోగ్య విషయంలో చాలా జాగరూకతతో మెలగాలి. మీరు తీసుకున్న ఆహారం, మీ ఆరోగ్యాన్ని మరియు మీ శిశువు యొక్క ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా,మీరు గర్భాన్ని మోస్తున్నప్పుడు, మీ పోషక అవసరాలు మారుతాయి. మీరు మీ కోసం మాత్రమే కాక, మీ లోపల ఎదుగుతున్న మీ శిశువు కొరకు కూడా తింటూ ఉండాలి. దీని అర్థం మీరు చాలా ఎక్కువగా తినాలని కాదు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని సేవిస్తూ అనారోగ్యకరమైన వాటికి దూరంగా ఉండాలి.పండ్లు పోషకాలు పుష్కలంగా ఉన్నందున, గర్భిణీ స్త్రీలు వీటిని ముఖ్యంగా తినాలి. అయితే, గర్భిణీ స్త్రీలు పూర్తిగా తినకూడని పండ్లు కొన్ని ఉన్నాయి. అయితే, నిమ్మకాయ సురక్షితమైనదేనా? అవును, నిమ్మరసం గర్భిణీ స్త్రీలకీ సురక్షితమైనదే! అయినప్పటికీ, గైనకాలజిస్ట్ ను సంప్రదించి తాగడం మంచిది. గర్భవతిగా ఉన్నప్పుడు నిమ్మ రసం తాగడం వలన కలిగే ప్రయోజనాలను గురించి ఇప్పుడు తెలుసుకోండి.గర్భిణీ స్త్రీలు నిమ్మరసం తాగడం వలన కలిగే పది ప్రయోజనాలు విటమిన్ సి:గర్భిణుల్లో చాలామంది విటమిన్ సి యొక్క లోపంతో బాధపడుతున్నారు. నిమ్మకాయ విటమిన్ సి యొక్క మంచి వనరు. గర్భిణీ స్త్రీలు నిమ్మ రసంను రోజూ త్రాగితే, వారు విటమిన్ సి సప్లిమెంట్ల మీద ఆధారపడకుండానే, కావలసిన విటమిన్ సిని పొందగలరు.మలబద్దకం:సాధారణంగా, గర్భిణీ స్త్రీలలో మలబద్ధకం సమస్య అధికం. నిమ్మ రసం తాగితే, కాలేయం ప్రేరేపణకు సహాయపడుతుంది. ఇది అతిసారం మరియు మలబద్ధకంలను నిరోధిస్తుంది. మీరు నిమ్మరసంను క్రమం తప్పకుండా తాగితే, మీ ప్రేగుల్లో కదలికలు సక్రమంగా ఉంటాయి. హైడ్రేషన్:నిమ్మరసం తాగితే, గర్భిణీ స్త్రీ యొక్క శరీరం హైడ్రేట్ అవుతుంది. గర్భవతిగా ఉన్నప్పుడు నిమ్మరసం తాగడం వలన కలిగే ప్రయోజనాలలో ఇది ఒకటి. యాంటీఆక్సిడెంట్లునిమ్మరసం కూడా యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల నిమ్మకాయలను మంచి క్లెన్సర్లుగా భావిస్తారు. నిమ్మరసం మీ శరీరంలో విషాలను బయటకు నెట్టేస్తుంది. అంతేకాకుండా, గర్భిణీ స్త్రీలు నిమ్మ రసంను క్రమం తప్పకుండా తాగితే, కొన్ని రకాల అంటురోగాల నుండి దూరంగా ఉండవచ్చు. బిడ్డకు ఉపయోగకరం:కొన్ని అధ్యయనాల ప్రకారం, నిమ్మరసం తాగితే గర్భంలో శిశువుకు మంచిది అని చెబుతారు. బిడ్డ యొక్క ఎముకల నిర్మాణానికి అవసరమైన పొటాషియం నిమ్మకాయలలో ఉంటుంది. అలాగే, నిమ్మ రసం బిడ్డ యొక్క మెదడు అభివ ృద్ధిలో సహాయపడుతుంది. అజీర్ణంమీ జీర్ణ అవయవాలకు మేలు కలిగించడం చేత నిమ్మరసం అజీర్ణంను కూడా నివారిస్తుంది. గర్భవతిగా ఉన్నప్పుడు నిమ్మరసం తాగడం వలన కలిగే ప్రయోజనాలలో ఇది ఒకటి.అధిక రక్తపోటు:మీరు గర్భవతి అయినప్పుడు, అధిక రక్తపోటు కలిగి ఉండటం మంచిది కాదు. కొన్ని ఆధారాలు దీర్ఘకాలిక అధిక రక్తపోటు ముందస్తు జననాలకు దారితీస్తుందని చెప్తున్నాయి. నిమ్మరసం తాగడం వలన,మీ రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, కనుక దీనిని గర్భవతిగా ఉన్నప్పుడు సేవించడం అవసరం. పాదాల వాపు:పాదాల వాపు నొప్పిని కలుగజేయటమే కాక అనారోగ్యం కూడా! ఒక చెంచాడు నిమ్మ రసం తీసుకొని గోరువెచ్చని నీటిలో కలిపి తాగండి . ఇలా చేస్తే మీరు గర్భవతిగా ఉన్నప్పుడు వాపు తగ్గించడానికి సహాయపడుతుంది.నెప్పులుజిప్రసవానికి ముందు స్త్రీలు ఆందోళనకు లోనవుతారనేది నిజం. కొంతమంది తేనెతో కలిపి నిమ్మ రసంను తీసుకోవడం వలన ప్రసవం సులభంగా జరుగుతుందని చెప్తారు. ఈ చిట్కా పని చేయాలంటే, 5 వ నెల నుండి డెలివరీ తేదీ వరకు నిమ్మరసంను తీసుకోవడం అవసరం. పాటించేముందు,గైనకాలజిస్ట్ ను సంప్రదించి తాగడం మంచిది. గుండెల్లో మంటగర్భవతి ఉన్నప్పుడు నిమ్మ రసం తాగితే చాలా ప్రయోజనాలు కలుగుతాయి. నిమ్మరసం గర్భంతో ముడిపడిఉన్న అనేక చిన్న చిన్న నలతలు, రుగ్మతలు నివారించడంలో కూడా సహాయపడుతుంది. ఉదాహరణకు, ఉబ్బరం మరియు గుండెల్లో మంటను నిరోధించవచ్చు.

## మేకప్‌తో అనర్థాలు



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): చాలా మంది అమ్మాయిలు మేకప్ లేనిదే బయటకురారు. మేకప్ రీతుల్లో ప్రస్తుతం ఎన్నో మార్పులు వచ్చాయి. అయితే అవి ఎంత ఆకర్షణీయమో అంతే హానికరం అంటున్నారు నిపుణులు. ఏ సౌందర్య సాధనం తీసుకున్నా దానిలో నీరు, ఆయిల్స్‌తో పాటు తప్పనిసరిగా ఎమల్సిఫయర్స్, ప్రిజర్వేటివ్స్, థికెనర్స్, ఫ్రాగ్రెన్సెస్, స్టెబిలైజర్స్, కలర్ ఏజెంట్స్ ఉంటాయి. ఇవి ఆయా ఉత్పత్తుల్లో ఫంగస్ చేరకుండా, ఆకర్షణీయమైన రంగుకోసం ఎక్కువరోజులు నిల్వ ఉండడానికి ఉపయోగపడతాయి. అయితే వీటిలో చర్మ సమస్యలు తెచ్చిపెట్టేది ఫ్రాగ్రెన్సెస్, ప్రిజర్వేటివ్స్, రంగు రసాయనాలు అని చెబుతున్నారు నిపుణులు. క్రీములు,పౌడర్లు, షాంపూల్లో.. సౌందర్య సాధనాల వల్ల ఎన్నో అనర్థాలు వస్తున్నాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సౌందర్య సాధనాలుగా వాటి ప్రభావంపై ఢిల్లీలోని ఫార్మాస్యూటికల్ సైన్సెస్ సంస్థ (డి.ఐ.ఎఫ్.ఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టాక్సికోలాజికల్ రీసెర్చ్ (ఐ.ఐ.టి.ఆర్) సంయుక్తంగా నిర్వహించిన పలు అధ్యయనాల్లో ఎన్నో వాస్తవాలను వెల్లడించింది. చర్మానికి రంగునిచ్చేందుకు ఫెయిర్‌నెస్ క్రీముల్లో హైడ్రోక్వినోన్‌ను ప్రధాన మిశ్రమ పదార్థంగా ఉపయోగిస్తారు. మెలనోసైట్లను ప్రభావితం చేసే ఈ హైడ్రోక్వినోన్ క్యాన్సర్ కారకమని అధ్యయనంలో వెల్లడైంది. అలాగే పౌడర్లు, ఫౌండేషన్లలో మెత్తగా ఉండడానికి చూర్ణం చేసిన నానో కణాలు కలుపుతారు. అవి చర్మం, రక్తనాళాలు కణాల్లోకి చొచ్చుకుపోయి లోపలి అవయవాలను పాడు చేయడమే కాకుండా, వేరే కణాలను పుట్టించి డీఎన్ఏ, జీవకణాలను విచ్ఛిన్నం చేస్తాయి. ఇక షాంపూలు నిల్వ చేసేందుకు, వాటిలో పేరా బెంజీన్లను ఉపయోగిస్తున్నట్టు నిర్ధారించాయి. శరీరంలోని ఎండోక్రైన్లను దెబ్బతీయడంతో పాటు క్యాన్సర్‌ను కలిగించే శక్తి ఈ పేరాబెంజీన్లకు ఉంటుందని అధ్యయనాల్లో తేల్చి చెప్పారు. లిప్‌స్టిక్ వల్ల క్యాన్సర్.. పెదాలకు వేసే లిప్‌స్టిక్‌లో క్యాన్సర్ కారకాలు ఉన్నాయి. లిప్‌స్టిక్ ఎర్రగా నిల్వ ఉండడానికి పారాబెన్స్, బిస్మత్ ఆక్సీ క్లోరైడ్ పదార్థాలను కలుపుతారు. ఇవి క్యాన్సర్‌ను కలిగిస్తాయి. గురక, దగ్గు, కంటి సంబంధిత వ్యాధులు, చర్మవ్యాధులను కూడా కలుగచేస్తాయి. లిప్‌స్టిక్‌లో ఉపయోగించే మినరల్ ఆయిల్ చర్మ రంధ్రాలను మూసివేస్తుంది. అందువల్ల వీలైనంత వరకూ తక్కువ గాఢత ఉన్న లిప్‌స్టిక్‌లు వేసుకోవాలని బ్యూటిషియన్లు చెప్తున్నారు. కండ్లకు వాడే ఐలైనర్లు, మస్కారా వల్ల కండ్లు ఎర్రపడటం, కంటిచూపు మందగించడం, దురద, నీరు కారడం వంటి సమస్యలు వస్తాయి. కేవలం కాటుక వల్లనే 10 నుంచి 15 శాతం ఎలర్జీలు వస్తున్నాయని పరిశోధనాల ద్వారా తెలిసింది.

## శ్వాసతో ఉపశమనం...



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): 'దీర్ఘమైన శ్వాస తీసుకోండి..' ఒత్తిడి నుంచి ఉపశమనం కలగడానికి అందరు చెప్పే సలహా ఇది. నిజమే మనం తీసుకునే శ్వాసను బట్టే కదా.. జీవిత కాలాన్ని లెక్కించేది. నిజంగానే శ్వాస ఎక్కువ సేపు తీసుకోవడం, అంతకంటే ఎక్కువగా వదిలివేయడం యోగా, ప్రాణాయామంలో ఒక భాగం. దీర్ఘ శ్వాస తీసుకుని, దీర్ఘంగా వదిలేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది నరాలను ప్రశాంత పరచడమే కాదు... ఒత్తిడిని తగ్గించేస్తుంది. మిస్సిసిప్పీ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం దీర్ఘకాలిక మెడనొప్పులు, ఆందోళనలను శారీరక వ్యాయామం కంటే మెడిటేషన్ సులభంగా తగ్గిస్తుందని తేలింది. ఉరుకుల పరుగుల జీవితంలో ప్రశాంతంగా భోజనం చేయడం కూడా కుదరడం లేదు. ఇక డెడ్‌లైన్స్‌లో పనిచేయాల్సిన సమయంలో ప్రశాంతంగా కొన్ని నిమిషాలపాటు మెడిటేషన్‌చేయడం కష్టమైన పనే. అయినా కచ్చితంగా సమయం కేటాయించాలంటున్నారు వైద్యులు. కొన్ని నిమిషాల మెడిటేషన్ మీ ఉత్పాదకతను పెంచడమే కాదు... ఒత్తిళ్లను తగ్గించి మీ ఏకాగ్రతను పెంచుతుంది. సులభమైన మెడిటేషన్ టెక్నిక్స్ మీకోసం... పొద్దున లేవగానే హడావుడిగా ఆఫీసుకు పెరుగుత్తుతున్నారా... అయితే మీ జీవితానికి మరింత ఒత్తిడిని పెంచుతున్నట్టే. మీ రోజును ప్రారంభించడానికి ముందు కొన్ని నిమిషాలపాటు మెడిటేషన్ చేయండి. బెడ్ మీదనే పద్మాసనంలో కూర్చుని చేతులను పాదాలమీద ఉంచండి. కొన్ని నిమిషాలపాటు కళ్లను మూసుకుని మీ ఆలోచనలను పరిశీలించండి. ఆ రోజు మీరు చేయబోయే కార్యక్రమాలు, పనుల గురించి కాకుండా... మీకు నచ్చే, మీకు విశ్రాంతి కలిగించే విషయాల మీద దృష్టి సారించండి. మొదట ఐదు నిమిషాలతో మొదలుపెట్టి తరువాత 15 నిమిషాలకు పొడిగించండి.

దీర్ఘ శ్వాసలు తీసుకోండి. గాలి లోపలికి వెళ్లడం లోపలినుంచి బయటికి రావడాన్ని పూర్తిగా గమనించండి. స్ట్రెస్‌ను పోగొట్టడంలో కీలకం ఇది. శ్వాస మీద శ్రద్ధ పెట్టడం వల్ల మరింత ఆక్సిజన్‌ను లోపలికి తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇది మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతుంది. దీన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా చేయొచ్చు. మరింత ఏకాగ్రత పెరగాలంటే కళ్లు మూసుకోవాలి. ఐదు లెక్కబెడుతూ శ్వా తీసుకోవాలి. పది లెక్కబెడుతూ శ్వాస వదిలేయాలి. మీ సామర్థ్యాఇన్న బట్టి సంఖ్యను పెంచుకోవచ్చు. కానీ ఉచ్ఛ్వాస నిశ్వాసల నిష్పత్తి 1:2గా ఉండాలి. చేసినప్పుడల్లా పదిసార్లు చేయండి. శ్వాస తీసుకునేటప్పుడు చప్పుడు రాకుండా జాగ్రత్త తీసుకోండి.

రిలాక్స్ అవ్వడానికి మరో టెక్నిక్ యోగనిద్ర. వెల్లకిలా పడుకోండి. చేతులను, కాళ్లను శరీరానికి కొంచెం దూరంగా ఉంచండి. శరీరం వేడెక్కినట్టుగా ఊహించుకోండి. బొటన వేలునుంచి పాదం, కాలు, మోకాళ్లు... పొత్తికడుపు, పొట్ట, ఛాతి, భుజాలు, మెడ వరకు ఆ మంట కొద్దిగా వస్తున్నట్టు ఊహించండి. ఎడమ కాలునుంచి ప్రారంభించి కుడికాలువైపు ముగించండి. చివరకు ముఖం, కళ్లు కూడా అలాగే చేయండి. ఒక సర్కిల్ పూర్తయిన తరువాత కళ్లు తెరిచి లేచి కూర్చోండి.

## వంట సోడాతో...



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): మామూలుగా మనం వంటసోడాను వంటల్లో వాడుతుంటాం. కానీ వంట సోడా వలన ఇంకా ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో మీకు తెలుసా? ఆమ్లెట్ ఉబ్బినట్లుగా రావాలంటే గుడ్డుసొనలో చిటికెడు వంటసోడా కలపాలి. అలాగే కేక్ తయారీలోనూ ఉపయోగించవచ్చు.

బజ్జీలు, పకోడీలు లాంటివి కరకరలాడాలంటే, వాటి తయారీలో చిటికెడు వంటసోడా కలిపితే సరిపోతుంది. స్నానాల గదిలో అద్దాలపైన పడిన నీటి మరకలను తొలగించాలంటే... వంటసోడాలో నీళ్ళు కలిపి పేస్ట్ లా చేసి దూదితో అద్దాన్ని తుడవాలి. తరువాత పొడి వస్త్రంతో తుడిస్తే సరిపోతుంది. బకెట్ నీళ్ళలో చెంచా వంటసోడా వేసుకుని స్నానం చేస్తే చర్మ సమస్యలు దూరమవుతాయి. ఫ్లవర్ వాజ్ లో పూలు ఎక్కువ రోజులు తాజాగా వుండాలంటే నీళ్ళల్లో చిటికెడు వంటసోడా కలపాలి. సాక్సుల దుర్వాసన దూరం చెయ్యాలంటే వంటసోడా కలిపిన నీటితో వాటిని నానబెటట్టి, వాటిని ఉతకాలి. చెక్క ఫర్నిచర్ పై పడిన పదార్థాల మరకలు పోగొట్టాలంటే ఒక మగ్గు నీటిలో చెంచా వంటసోడా వేసి, మరకలు పడిన చోట ఈ నీటితో తుడిస్తే సరిపోతుంది. చెమట వాసన దూరం కావాలంటే కొన్ని నీటిలో పావు చెంచా వంటసోడా కలిపి చల్లుకోండి. చెమట దుర్వాసన దూరమవుతుంది. దంతాలు పచ్చగా ఉంటే టూత్ పేస్ట్ పై చిటికెడు వంటసోడా వేసుకుని తోముకోండి. దంతాలు మిలమిలా మెరుస్తాయి. నోటి దుర్వాసన ఇబ్బంది పెడితే... గ్లాసు నీటిలో రెండు చెంచాల వంటసోడా కలిపి పుక్కిలించాలి. దీనివల్ల నోరు రోజంతా తాజాగా వుంటుంది. వస్త్రాలను శుభ్రం చేయడానికి వంటసోడా బాగా ఉపయోగపడుతుంది. గ్రీజు మరకలైతే ఆ ప్రాంతంలో వంటసోడా చల్లి రుద్ది చూడండి. క్షణాల్లో మరక మాయం.

## మొక్కజొన్న కర్రీ తయారీ

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): కావల్సినవి: లేత మొక్కజొన్న - ఒకటి (ముక్కల్లా కోయాలి), ఉడికించిన స్వీట్‌కార్న్ - రెండు కప్పులు, ఉల్లిపాయ - ఒకటి, అల్లంవెల్లుల్లి ముద్ద - రెండు చెంచాలు, కరివేపాకు - రెండు రెబ్బలు, ఆవాలు - అరచెంచా, ఉప్పు - తగినంత, పసుపు - అరచెంచా, ధనియాలపొడి,జీలకర్రపొడి - చెంచా చొప్పున, పల్లీలపొడి - రెండు చెంచాలు, కొబ్బరిపాలు - అరకప్పు, పచ్చిమిర్చి - మూడు, ఆలివ్‌నూనె - టేబుల్‌స్పూను, టొమాటో గుజ్జు - టేబుల్‌స్పూను, కారం - చెంచా, కొత్తిమీరతరుగు-కొద్దిగా. తయారీ: బాణలిని పొయ్యిమీద పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక ఆవాలు వేయించాలి. రెండు మూడు నిమిషాలయ్యాక కరివేపాకూ, అల్లంవెల్లుల్లి ముద్దా, ఉల్లిపాయలూ వేయాలి. ఉల్లిపాయలు రంగు మారాక టొమాటో గుజ్జూ, పచ్చిమిర్చీ, కారం, ఉప్పూ, జీలకర్రపొడీ, ధనియాలపొడీ, పసుపూ వేసి మంట తగ్గించాలి. ఇది గ్రేవీలా తయారయ్యాక పల్లీలపొడీ, కాసిని నీళ్లూ పోయాలి. ఇందులో మొక్కజొన్నా, స్వీట్‌కార్న్ ముక్కలు వేయాలి. మొక్కజొన్న ముక్కలు ఉడికాక కొబ్బరిపాలు పోయాలి.



## థ్రిల్లింగ్, అడ్వెంచరస్ ఎలిమెంట్స్‌తో విక్రమ్ తంగలాన్ ట్రైలర్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ తంగలాన్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. విక్రమ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ రానే వచ్చింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగే ఘటనల నేపథ్యంలో కట్ చేసిన ట్రైలర్ విక్రమ్ థ్రిల్లింగ్, అడ్వెంచరస్ రైడ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. తంగలాన్ కోసం విక్రమ్ మరోసారి ప్రాణం పెట్టేశాడని ట్రైలర్‌తో అర్థమవుతోంది. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి రిలీజ్ చేసిన విక్రమ్, మాళవికా మోహనన్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తున్నాయి. ఈ సినిమా బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ స్టోరీ నేపథ్యంలో ఉండనుందని ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్ చెబుతోంది. ఈ చిత్రంలో పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## అలాంటి పాత్ర వస్తే మిస్ చేసుకోను

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్ గా పేరు తెచ్చుకున్న సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తను ఏ సినిమా చేసిన కూడా అది ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం. ఎంతో పద్ధతిగా పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ ఎన్నో సినిమాల్లో నటించి భారీ విజయాన్ని అందుకుంది సాయి పల్లవి. ఇకపోతే సాయి పల్లవి వచ్చిన ప్రతి ఆఫర్ ను ఆక్సెప్ట్ చెయ్యదు. తన దగ్గరికి వచ్చిన కథలో తన పాత్రకు ప్రాధాన్యత ఉండి అసభ్యకరమైన కంటెంట్ లేకుండా ఉంటే మాత్రమే ఆ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ వేస్తుంది. పద్ధతిగా ఉండే పాత్రలు మాత్రమే చేయడానికి ఇష్టపడుతుంది .అందుకే సాయి పల్లవిని ఆరాధించే వారిలో కోట్లాదిమంది ఉన్నారు. ఇలా సాయి పల్లవిని అభిమానించే వారు కోట్లల్లో ఉన్నారు అంటే దానికి కారణం ఆమె సింప్లిసిటీ. ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ ఎంతో అనుకూలంగా ఉంటుంది సాయి పల్లవి. ఇకపోతే ప్రస్తుతం సాయి పల్లవి తెలుగులో తండేల్ అనే సినిమా చేస్తుంది. కేవలం తెలుగులోనే కాకుండా బాలీవుడ్ ని కూడా ఎంటర్ చేస్తోంది సాయి పల్లవి. హిందీలో రామాయన్ లో సీత పాత్రలో కనిపించబోతోంది. ఇదిలా ఉంటే ఇటీవల ఆమె ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇక ఇంటర్వ్యూలో భాగంగా తాను ఎలాంటి పాత్రలు వస్తే చేయాలనుకుంటుంది అన్న విషయంపై క్లారిటీ ఇచ్చింది. 'ఎప్పుడూ ఒకే తరహా పాత్రలు చేస్తే బోరింగ్‌గా ఉంటుంది.



## అలాంటి పాత్ర చేయాలని ఉంది

అందాల ముద్దు గుమ్మ రీతు వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈమె పెళ్లి చూపులు సినిమాతో హీరోయిన్ గా మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఆ తర్వాత వరుసగా సినిమా అవకాశాలను దక్కించుకుంటూ వెళు తుంది. ఇకపోతే ఈమె తెలుగు తో పాటు ఇప్పటికే అనేక ఇతర భాష సినిమాలలో కూడా నటించి మంచి గుర్తింపును సంపాదించుకుంది. కెరియర్ లో ఇప్పటి వరకు చాలా సినిమాలలో నటించిన ఎక్కువ శాతం గ్రామర్ షో పాత్రల వైపు వెళ్లకుండా క్లాస్ అండ్ డీసెంట్ పాత్రలలోనే ఎక్కువ శాతం కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే ఈ బ్యూటీ కి ఓ పాత్రలో నటించాలని చాలా కోరికగా ఉందట. ఆ పాత్ర ఏమిటి అనే వివరాలను ఈమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో భాగంగా చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా రీతూ వర్మ తన డ్రీమ్ రోల్ గురించి చెబుతూ ... నాకు స్పై ఏజెంట్ పాత్రలో నటించాలని ఉంది అని ఈమె చెప్పింది. అలాగే ఎవరైనా "స్పై" ఏజెంట్ పాత్ర కథను నాకు చెప్పినట్లు అయితే దాదాపుగా ఆ సినిమా చేయడానికి నేను ప్రయత్నిస్తాను అని ఈ బ్యూటీ తాజా ఇంటర్వ్యూ లో తెలియజేసింది. మరి ఎవరైనా ఈ బ్యూటీ కోసం అదిరిపోయే స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ తో కూడిన స్పై అజెంట్ పాత్రను డిజైన్ చేస్తారేమో చూడాలి. ఇకపోతే ప్రస్తుతం రీతూ వర్మ , శ్రీ విష్ణు హీరోగా హాసిత్ గోలి దర్శకత్వంలో రూపొందుతున్న స్వాగ్ అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి ఈ బ్యూటీ కి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. దానికి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ లభించింది. మరి ఈ సినిమాతో ఈమెకు ఏ స్థాయి విజయం దక్కుతుందో తెలియాలి అంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.

## చేసుంటే పరిస్థితి వేరేలా ఉండేది?



తెలుగు సినీ పరిశ్రమలో అద్భుతమైన క్రేజ్ కలిగిన హీరోలలో అల్లు అర్జున్ ఒకరు. ఇక ఈయనకు సూపర్ క్రేజ్ ఉండడంతో ఈయన నటించే సినిమాలో అవకాశం వస్తే చాలా మంది ఎంతో సంతోషంగా సినిమాను ఓకే చేస్తూ ఉంటారు.కానీ అల్లు అర్జున్హీరో గా రూపొందిన కొన్ని సినిమాలను కొంత మంది బ్యూటీ లు రిజెక్ట్ చేశారు. ఆ వారు ఎవరు ఎందుకు రిజెక్ట్ చేశారు అనే వివరాలను తెలుసుకుందాం. అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన హీరోయిన్ గా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప మొదటి భాగంలో సుకుమార్ మొదటగా హీరోయిన్ గా సమంత ను అనుకున్నాడట. అందులో భాగంగా ఆమెకు కలిసి కథను కూడా వివరించాడట. కథ మొత్తం విన్న ఆమె సినిమా బాగుంది చేస్తాను అని చెప్పిందట. కానీ ఆ తర్వాత ఈమెకు ది ఫ్యామిలీ మెన్ సీజన్ 2 లో అవకాశం రావడంతో అందులో నటిస్తాను మీరు వేరే ఎవరినైనా చూసుకోండి అని చెప్పింది. దానితో సుకుమార్ , రష్మిక ను కలిసి ఈ సినిమాలో హీరోయిన్ గా ఒకే చేసుకున్నాడట. కొన్ని సంవత్సరాల క్రితం క్రితం అల్లు అర్జున్ "వేదం" అనే సినిమాలో హీరో గా నటించిన విషయం మనకు తెలిసిందే. ఈ మూవీ లో అనుష్క వేశ్య పాత్రలో నటించింది. ఈ మూవీ కి దర్శకత్వం వహించిన క్రిష్ జాగర్లమూడి మొదటగా అనుష్క పాత్ర కోసం నయనతార ను సంప్రదించాడట. కాకపోతే ఈమె ఈ సినిమాలో నటించడానికి అంగీకరించలేదట. అల్లు అర్జున్హీరో గా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప మొదటి భాగంలో సమంత ఐటమ్ సాంగ్ లో నటించిన విషయం మనకు తెలిసిందే. ఈ అవకాశం మొదటగా కృతి శెట్టి కి వచ్చిందట. కాకపోతే కెరియర్ బిగినింగ్ లోనే ఐటెం సాంగ్స్ చేస్తే ఆ తర్వాత కూడా అలాంటి అవకాశాలే వస్తాయి అని ఉద్దేశంతో ఈమె ఆ ఆఫర్ ను రిజెక్ట్ చేసిందట.



## మహేష్ ఫ్యాన్స్ గెట్ రెడీ

సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. అయితే ఈమె ఒకప్పటి స్టార్ హీరోయిన్. అంతేకాదు మోడల్ కూడా. మోడల్ గా తన కెరీర్ ని ప్రారంభించిన నమ్రత ఆ తర్వాత సినిమాల్లో నటించే అవకాశాన్ని అందుకొని స్టార్ హీరోయిన్గా గుర్తింపు సంపాదించుకుంది.1998లో జబ్ ప్యార్ కిస్ హెూత హై సినిమాతో బాలీవుడ్ లో కూడా పలు సినిమాల్లో నటించింది. అలా చాలా తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్గా వెలుగొందింది. ఈ సినిమా తర్వాత తనకే బాలీవుడ్ లో వరుస సినిమాల్లో నటించే అవకాశం వస్తున్న సమయంలో తెలుగులో మహేష్ బాబు వంశీ కాంబోలో వచ్చిన సినిమాలో హీరోయిన్ గా నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ఈ సినిమాతోనే టాలీవుడ్ కి పరిచయమైంది నమ్రత. మొదటి సినిమా తోనే హీరోయిన్గా మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ ఆ సినిమాతో విజయాన్ని మాత్రం అందుకోలేకపోయింది. ఈ సినిమా తర్వాత అంజి సినిమాలో నటించిన ఆమె మహేష్ బాబుతో నటించిన మొదటి సినిమాతోనే ఆయనతో ప్రేమలో పడిపోయింది. ఆ తర్వాత మహేష్ తో పెళ్లి బంధం లోకి అడుగు పెట్టింది. పెళ్లి తర్వాత ఒక్క సినిమా కూడా చేయలేదు. తనకి చాలా సినిమా ఆఫర్లు వచ్చినప్పటికీ వాటన్నిటినీ రిజెక్ట్ చేసింది. హీరోయిన్ గా తన కెరీర్ ను పక్కన పెట్టేసి కుటుంబాన్ని చేసుకుంటుంది. అయితే ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్న నమ్రతకు సంబంధించిన ఓ వార్త.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత.. ఆమె సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వనుందని జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రముఖ ఫ్యామిలీకి చెందిన ఓ యంగ్ హీరో సినిమాలో నమ్రత కీలక పాత్రలో నటించనుందని టాక్ వినిపిస్తోంది. అంతే కాదు.. నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో ఆమె కనిపించనుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు వెల్ కమ్ బ్యాక్ మేడమ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు..!!

Editor, printer, published Owned by **CHINTHALA RAMAKRISHNA,** Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 **Phone:** 8499902850 **RNI NO**:TELTEL/2022/81794